www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

మంగళవారం 3, సెప్టెంబర్ 2024 పేజీలు : 4



2లో

## వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక




- ప్రాథమిక నష్ట అంచనా వ్యయం రూ.5,438 కోట్లు
- భారీ వర్షాలతో 16 మంది ప్రాణాలు కోల్పోయారు
- ప్రతిపక్ష నేత మౌన ముద్ర ఎందుకు...?
- దోచుకున్న సొమ్ములో రూ.వెయ్యో, రూ.2 వేల కోట్లో బాధితులకు సహాయం చేయండి
- మాకు రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం కాదు
- వ్యాపార, స్వచ్ఛంద సంస్థలు బాధితులను ఆదుకోవాలి..
- ఖమ్మంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఖమ్మంలో పలు కాలనీల్లో పర్యటించి బాధితులకు ఓదార్పు

2లో..

# అండగా నిలిచేందుకే వచ్చా..

ఖమ్మం/తెలంగాణ (అక్షరంన్యూస్)హైదరాబాద్

అకాల వర్షాలు, వరదలతో నష్టపోయిన వారికి అండగా నిలిచేందుకే వచ్చానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించేందుకు ముఖ్యమంత్రి సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి తొలుత సూర్యాపేట జిల్లాకు చేరుకున్నారు. వరద నష్టాలపై మోతెలో సమీక్షించారు. అనంతరం ఖమ్మం జిల్లాకు చేరుకున్నారు. నాయకన్ గూడెం వద్ద పాలేరు కాలువ పొంగి రహదారి తెగిపోవడంతో దానిని పరిశీలించారు. అనంతరం పాలేరు ఎడమ కాలువ గండి పడడంతో దానిని పరిశీలించారు. అక్కడి నుంచి ఖమ్మం చేరుకున్నారు. మున్నేరు వరదతో మునిగి తీవ్రంగా నష్టపోయిన పోలేపల్లి, పెద్ద తండా, బొక్కలగడ్డ కాలనీలను పరిశీలించారు. దెబ్బతిన్న ఇళ్లలోకి వెళ్లి పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారిని ఓదార్చారు. అనంతరం ఖమ్మం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాలతో ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, 16 మంది ప్రాణాలు కోల్పోయారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, రహదారులు, కాలువలు, చెరువులకు గండ్లు పడడంతో పాటు విద్యుత్ సబ్‌స్టేషన్లు, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని... ప్రాథమికంగా రూ.5,438 కోట్ల ఆస్తి నష్టం వాటిలినట్లు అంచనా వేశామని తెలిపారు.



## రఘునాథపల్లిలో 21,13 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

గంజాయి విలువ రూ 5,25,000 ఒకరిపై కేసు నమోదు

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ): రఘునాథపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గల పశువుల ఆసుపత్రి వద్ద గంజాయి తరలిస్తున్న వ్యక్తి నుండి 21.13 కిలోల ఎండు గంజాయిని రఘునాథపల్లి సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం పట్టుకున్నారు.

2లో..




## గోదారి ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

? భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం పెరిగే అవకాశం ఉంటుంది జిల్లా కలెక్టర్ : జితేష్ వి.పాటిల్

భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ అక్షరం కలెక్టరేట్ న్యూస్: రాబోయే రెండు రోజుల్లో ఎగువ నుంచి వచ్చే వరద ఉధృతితో భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం పెరిగే అవకాశం ఉంటుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు, ప్రజలు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా అశ్వాపురం, భద్రాచలం, బూర్గంపాడు, చర్ల, దుమ్ముగూడెం, మణుగూరు, పినపాక మండలాల పరిధిలోని లోతట్టు గ్రామాలకు చెందిన ప్రజలు నిరంతరం గోదావరి ఉధృతిని గమనించాలని సూచించారు. అధికారులు ఈ గ్రామాల విషయంలో వెంటనే స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ

మిగతా2 లో..



## ఏపీ డిప్యుటీ సీఎమ్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుక

**-చొప్పదండి లో నిర్వహించిన ఏపీ డిప్యుటీ సీఎమ్**
**-పవన్ కళ్యాణ్ 55 వ జన్మదిన వేడుక**




**చొప్పదండి/ కరీంనగర్, సెప్టెంబర్ 02 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లో ఏపీ డిప్యుటీ సీఎమ్, సినీ నటుడు పవన్ కళ్యాణ్ 55 వ జన్మదిన వేడుక ను పవన్ కళ్యాణ్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. చొప్పదండి పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా లో కేకు కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుక నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమం లో పవన్ కళ్యాణ్ అభిమాన సంఘము నాయకులు దుర్గం చరణ్, కొత్తూరి శ్రీనివాస్, రాయుడు, చిలుక రాజు,పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రతి ఇంటింటా విష జ్వరాలు

**-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ డిమాండ్**



**చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 02 (అక్షరం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి ఇంటింటికి ఇద్దరు చొప్పున విష జ్వరాలతో బాధపడుతున్నారని, జ్వరాల నియంత్రణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమైందని, అంతేకాకుండా గ్రామపంచాయతీ లలో ఎక్కడ కూడా బ్లీచింగ్ పౌడర్ గాని దోమల మందు పిచికారి చేయకపోవడంతో ప్రతి ఒక్కరూ విష జ్వరాల బారిన పడవలసిన పరిస్థితి ఏర్పడిందని ,ప్రాణాలు కాపాడుకోవడం కోసం ప్రైవేట్ దవాఖాన్లకు వెళితే అక్కడ విపరీతమైన ఫీజులు వసూలు చేస్తున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రతి ఇంటింటా జ్వరాల సర్వే చేయాలని ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్తే అరకోర మందులతో సరిపెడుతున్నారని ప్రజలు వాపోతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రులకు పూర్తిస్థాయిలో మందులు మంజూరు చేయాలని బిజెపి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మానేరు పరివాహక ప్రాంతాన్ని గుంపుల మానేరు బ్రిడ్జిని పరిశీలించిన పోలీస్ కమిషనర్









**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 02(అక్షరం న్యూస్):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి: పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ అన్నారు ఈ సందర్భంగా సోమవారం ఓదెల మండలంలోని మానేరు పరివాహక ప్రాంతమైన గుంపుల మానేరు బ్రిడ్జిని పరిశీలించారు, గుంపుల మానేరు బ్రిడ్జి వద్ద మానేరు వరద ఉధృతి ని డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలించి, అత్యవసర పరిస్థితిలలో తీసుకోవాల్సిన ముందస్తు భద్రత చర్యలపై అధికారులకు పలు ఆదేశాలు, జారీ చేశారు ఈ నేపథ్యంలో మానేరు బ్రిడ్జ్ పై ప్రమాదకరంగా ఉన్న సైడ్ సేఫ్టీ వాల్ ను మరమ్మత్తు చేపించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ.... ప్రజలు ఎవరుకూడా అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు రావద్దని, ప్రయాణాలు చేయకూడదని సీపీ సూచించారు.వర్షాలతో, వరద ప్రవహించే ప్రాంతాలలో, నదులు, కాలువలు, వంకలు, ప్రాజెక్ట్, జల పాతాల ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. వరదల వలన ఇబ్బంది ఏర్పడిన సమయంలో రక్షణ చర్యలు చేపట్టేందుకు వెంటనే స్పందించి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా కాపాడడం కోసం శిక్షణా పొందిన సిబ్బంది తో పాటు ఒక వాటర్ బోటు, వివిధ రక్షణ పరికరాల ద్వారా కూడిన డిడిఆర్ఎఫ్ (డిస్టిక్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) పోలీసు టీమ్ ఎల్లపుడు అందుబాటులో ఉంచడం జరిగింది అని తెలిపారు. పలు చోట్ల లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరడం, లో లెవెల్ బ్రిడ్జ్ లు మునిగి రహదారుల పై నుండి వరద ప్రవహించడం వలన రవాణా రాకపోకలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ముంపునకు గురైన ప్రజలు ఎవ్వరూ అధైర్య పడవద్దని,నీటి ప్రవాహం ఉన్న వంతెనలు, రోడ్ల వద్ద రాకపోకలు నిలిపి వేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712656597, స్థానిక పోలీస్ వారికీ లేదా డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసువారి సహాయం పొందాలని అన్నారు. భారీ వర్షాల, వరదల వలన ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టం లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సీపీ అధికారులను ఆదేశించారు. ప్రజలు, యువత అత్యవసరమైయితే తప్ప బయటకి రావద్దని ఉధృతంగా ప్రవహిస్తున్న నదులను పొంగిపొర్లుతున్న వరద నీటిని, జలపాతం లను, చెరువులను, వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చేతన ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ యాదవ్ , స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ వెంకటేష్, పోత్కపల్లి ఎస్ఐ అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మళ్ళీ మొదలైన సెంట్రల్ లైంటింగ్ విద్యుత్ టవర్ ల నిర్మాణం

**-ఎక్కడైతే నిర్మించక వదిలిపెట్టారో అక్కడ**
**-దాదాపు ఒక మూడు ప్రదేశాలలో టవర్ లు నిర్మించక వదిలి పెట్టిన ప్రదేశం లలో**
**-విద్యుత్ టవర్ లని వెంటనే నిర్మించాలి**
**-విద్యుత్ టవర్ ల నిర్మాణం లో వివక్షత లేకుండా నిర్మించాలి.**

**చొప్పదండి/ కరీంనగర్,సెప్టెంబర్ 02 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లో నిర్మిస్తున్న సెంట్రల్ లైంటింగ్ నిర్మాణం లో భాగంగా నిర్మిస్తున్న విద్యుత్ టవర్ ల నిర్మాణం తిరిగి వారం రోజుల నుంచి నిర్మాణ పనులు తిరిగి మొదలు పెట్టారు. ఈయొక్క విద్యుత్ టవర్ ల నిర్మాణం ను గత సంవత్సరము అసెంబ్లీ ఎన్నికలు ముందు నిలిపి వేశారు. అయితే వారం రోజుల నుంచి తిరిగి ఈయొక్క విద్యుత్ టవర్ ల నిర్మాణం ను మళ్ళీ మొదలు పెట్టారు. అయితే రెండు మూడు ప్రదేశాలలో మరి ఎందుకో ఈయొక్క టవర్ లను నిర్మించక సుమారు ముప్పై మీటర్లకు ఒక టవర్ వుండాల్సిన ప్రదేశం లో అరవై మీటర్ లకు ఒక విద్యుత్ టవర్ ని నిర్మించారు. మరి ఇలా విద్యుత్ టవర్ ని ఏర్పాటు చేయవల్సిన ప్రదేశం లో టవర్ నిర్మించకుండా ఉండటం లో ఆంతర్యం ఎమిటో మరి ఈ యొక్క విద్యుత్ టవర్ లని నిర్మిస్తున్న సదరు కాంట్రాక్టర్ కి, అలాగే మున్సి పాలిటీ అధికారులకే తెలియాలి. ఇప్పటికి అయినా ఎక్కడ అయితే కావాలని విద్యుత్ టవర్ లు నిర్మించకుండా 60 మీటర్ లకి, 70 మీటర్ లకి ఎక్కడ అయితే నిర్మించారో అక్కడ సుమారు 30 మీటర్ లకే విద్యుత్ టవర్ నిర్మించాలి. ఒక విద్యుత్ టవర్ కి ఇంకో విద్యుత్ టవర్ కి ఎక్కువ దూరం ఉన్నట్లు అయితే అక్కడ విద్యుత్ తీగలు ఎక్కువ దూరం కావటం వలన విద్యుత్ తీగలు కిందికి ఊగులాడే పరిస్థితి ఉంటుంది. కావున ఇప్పటికి అయినా వెంటనే కావాలని విద్యుత్ టవర్ లు నిర్మించక వదిలి వేసిన ప్రదేశం లో విద్యుత్ టవర్ లు నిర్మించి విద్యుత్ టవర్ ల నిర్మాణం లో వివక్ష చూప కుండా ఉండాలి.



# హోండాపై పొంగులేటి... స్కూటీలో ఆర్ఆర్ఆర్..





– ఖమ్మం రూరల్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన..

– బాధితులకు అండగా ఉంటామని భరోసా..

**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 2 (అక్షరంన్యూస్):** ఖమ్మం రూరల్ : హెండా యూనికార్న్ ని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నడుపుతూ.... స్కూటీలో ఆర్ ఆర్ ఆర్ వెనకాల కూర్చుని ఎడతెరిపి లేకుండా రెండు రోజుల పాటు కురిసిన వర్షాలకు అతలకుతాలమైన ఖమ్మం రూరల్ మండల వరద ప్రభావిత ప్రాంతాల్లో సోమవారం ఉదయం పర్యటించారు. మండలంలోని నాయుడుపేట, జలగంనగర్, సాయి ప్రభాత్ నగర్ –1,2, టెంపుల్ సిటీ, పెద్దతండా, కరుణగిరి, రాజీవ్ గృహకల్ప ప్రాంతాలను సందర్శించారు. బాధితులను ఓదార్చారు. కొంతమంది మహిళలు వారి ముందు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఖచ్చితంగా బాధితులందరినీ ఆదుకుంటామని, ఏ ఒక్కరికి ఇబ్బందులు కలిగించబోమని మంత్రి పొంగులేటి బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు.





## ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు చర్యలు

**- కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 02 / అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వర్షం కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర స్పష్టం చేశారు. సోమవారం టిజిఎస్ఏ నుంచి టిప్పు కాని బ్రిడ్జి వరకు, సన్ సిటీ 60 ఫీట్ల రోడ్, వైష్ణవి ఒయాసిస్ రోడ్ లో నిలిచిన నీరు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ సిబ్బంది సహకారంతో వరద నీటి సమస్యను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వర్షం నీరు వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అవసరమైతే 9030740042 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ



కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, శానిటరీ శ్రీనివాస్, గోపాల్, సంతోష్ తదితరులు జవాన్ లక్ష్మీనారాయణ, డిజాస్టర్ టీం రాము, పాల్గొన్నారు.

## నెక్నాంపూర్ చెరువును సందర్శించిన కలెక్టర్ శశాంక



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 02 / అక్షరం న్యూస్ :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో నెక్నాంపూర్ చెరువును రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి సందర్శించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్థానికంగా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



## కూలిన ఇండ్లను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 2/అక్షరంన్యూస్:** ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో భారీ వర్షాలకుకూలిన ఇండ్లనుకాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షుడు కురుమ సాయిబాబా స్థాని క కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సోమ వారంపరిశీలించారు కూలిన ఇండ్లను పరి శీలించి బాధిత కుటుంబసభ్యులతో మా ట్లాడి వారికి ధైర్యాన్ని కల్పించారుఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఎమ్మెల్యే హెల్ప్ లైన్ కు సంప్ర దించాలనికాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ సభ్యు లు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు ఈ



కార్యక్రమంలో సృజన గౌడ్ బోయిని నారాయణ చందు తదితరులు పాల్గొన్నారు.